Wednesday 17 Aug 2005

ఆంధ్రజ్యోతి

అమెరికా అభివృద్ధికే కాదు

# ఇండియాకు మీ సహాయం అవసరం: మధు యాస్కీ



డల్లాస్ ఆగస్టు 15: డల్లాస్‌లోని తెలుగు కమ్యూనిటీ ప్రజలకు ఎం.పి మధుయాస్కీ గౌడ్ ఆగస్టు 14న స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు సోసియేషన్ ఫర్ నార్త్ టెక్సాస్ (TANTEX)తో కలిసి 'గానసుధ' వీక్లీ రేడియో నిర్వహించిన ఇంటర్వ్యూలో మధు ఈ శుభా కాంక్షలు తెలియాజేశారు. ఎన్ ఆర్ ఐల సహాయం అమెరికా అభివృద్ధికే కాదు ఇండియాలోకూడా చేయాలని "TANTEX' ట్రస్టీబోర్డ్ చైర్మన్ తోటకూర ప్రసాద్‌తో ఇచ్చిన రేడియో ఇంట ర్వ్యూలో మధు యాస్కీ కోరారు. సహాయం చేయటానికి ఎన్ ఆర్ ఐలకు ఇది సరైన సమయం అని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంతారాలు, కాలయాపన జరగకుండా తాను తొడ్పడతానని మధు సూచించారు.

తమ నేటివ్ ప్రాంతాలలో విద్యా, వైద్య, నీటిపారుదలకు సంబంధించి మౌళిక సదుపాయాల కల్ప నకు సహాయం చేయటానికి ముందుకు వచ్చే ఎన్ ఆర్ ఐలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని ఎంపి తెలిపారు. అవినీతి, నిరక్షరాస్యత నిర్మూలన ద్వారా నూతన భార తాన్ని నిర్మించడంలో ఎన్ ఆర్ ఐలు కీలక పాత్ర పోషించాలని, భారత్‌లోని పర్యాటక ప్రదేశాలగు

రించి అమెరికన్ మేయిన్ స్ట్రీమ్‌లో ప్రచారం చేయాలని, అక్కడివారిని ఇండియాను సందర్శించేలా ప్రోత్సహించాలని ఎన్ఆర్ఐలను ఆయన కోరారు. ద్వంద పౌరసత్వానికి సంబంధించిన బిల్లు మరో రెండురోజుల్లో పార్లమెంటులో ప్రవేశపెడుతున్నట్లు మధు ప్రకటించారు. వచ్చేనెల నుంచి ఎన్ ఆర్ ఐలు ద్వందపౌరసత్వానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. వచ్చే సంవత్సరం మెదటి వారంలో హైదరాబాద్‌లో నిర్వహించే తృతీయప్రవాస భారతీయ దినోత్సవానికి ఎన్ఆర్ లను మధు యాస్కీ సాదరంగా ఆహ్వానించారు. ఈ రేడియే ఇంటర్వ్యూకు హాజరు కావటానికి అవకాశం కల్పించిన 'టెంటెక్స్'కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.